www.sphoortipatrika.com APTEL/26/A0542

# స్ఫూర్తి పత్రిక

Voice of Truth



విలేకరులు కావలెను

స్ఫూర్తి పత్రిక డైలీ పేపర్ నందు

కర్నూలు,నంద్యాల,అనంతపురం, శ్రీ సత్యసాయి, వైయస్సార్ ,తిరుపతి, అన్నమయ్య ,చిత్తూరు ,జిల్లాలలో పనిచేసేందుకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నియోజకవర్గ ఇన్చార్జీలు మండల రిపోర్టర్స్ కావలెను.

స్ఫూర్తి పత్రిక Voice of Truth

గతంలో పత్రికా రంగంలో పనిచేసిన అనుభవం వార్తలు చక్కగా రాయగలిగే నైపుణ్యం గల వారికి అవకాశం కలదు.

ఎటువంటి యాడ్స్ టార్గెట్లు లేదు. కొత్త వారికి అవకాశం కలదు.

ఆసక్తి గలవారు సంప్రదించండి : 8179446036,7794947413.



ప్రచురణ : కర్నూలు | సంపాదకుడు : నరసనాయుడు బోయ | సంపుటి : 01 సంచిక :22 | పేజీలు : 04 వెల రూ. 2/- | సోమవారం 23-03-2026

PUBLICATION : KURNOOL | EDITOR : NARASANAIDU BOYA | VOLUME : 01 ISSUE : 22 | PAGES : 04 PRICE : 2 | MONDAY, 23 MARCH 2026

Kurnool Edition | Covering Andhra Pradesh & Telangana |


## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి



- ఉత్తరాంధ్రను ఉత్తుత్తి ఆంధ్రగా మార్చారు
- ఉత్తరాంధ్ర అభివృద్ధికి రెండు కళ్లు
- వ్యవస్థలను భ్రష్టుపట్టించే సైకో మనస్తత్వం

సమాజం పట్ల, కన్నతల్లి, తోబుట్టువు పట్ల కనీస కనికరం, గౌరవం లేని వ్యక్తి నాయకుడిగా ఎలా రాణిస్తారని వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఓటమి తర్వాత కూడా జగన్ తన దుర్మార్గపు ఆలోచనలను మానుకోలేదని, సొంత కుటుంబ సభ్యులపైనే విషప్రచారం మిగతా 2లో

## అధికార పీఠంపై 25 ఏళ్లు... ప్రధాని మోదీకి
# సెల్యూట్ చేస్తున్నా

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు.
- దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు.
- 25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు.
- దీనిపై ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు.
- ఈ చారిత్రక ఘనత సాధించిన ప్రధాని మోదీకి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు.
- భారతదేశ చరిత్రలోనే సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా మీరు సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పిన ఈ చారిత్రక సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు.



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత రాజకీయ చరిత్రలో ఒక కొత్త రికార్డు సృష్టించారు. దేశంలో సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా ఆయన నిలిచారు. 25 ఏళ్లుగా ఆయన అధికార పీఠంపై ఉన్నారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా సుదీర్ఘకాలం పనిచేసిన ఆయన, ఆ తర్వాత 2014 నుంచి భారతదేశ ప్రధానిగా అధికారంలో కొనసాగుతున్నారు. మిగతా 2లో

## ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదు: సీపీఐ నారాయణ



- టీటీడీ ఛైర్మన్ వ్యవహారంపై సీపీఐ నారాయణ హాట్ కామెంట్స్ చేశారు. పవిత్ర ఆలయాన్ని చంద్రబాబు శుద్ధి చేస్తాడని ఆశించామని.. ఛైర్మన్‌ను రాజీనామా చేయమని బాబు ఎందుకు చెప్పడం లేదంటూ నారాయణ ప్రశ్నించారు.
- ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదంటూ మండిపడ్డారు.

విజయవాడ: టీటీడీ ఛైర్మన్ వ్యవహారంపై సీపీఐ నారాయణ హాట్ కామెంట్స్ చేశారు. పవిత్ర ఆలయాన్ని మిగతా 2లో

## 48గంటల్లో హోర్ముజ్‌ను తెరవాలి.. లేదంటే నాశనమే

- ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.
- రాబోయే 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రాలతో పాటు పలు కీలక ప్లాంట్లను బాంబులతో నేలమట్టం చేస్తామని ఆయన హెచ్చరించారు



ఇరాన్ తీరుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాబోయే 48 గంటల్లోగా హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరవకపోతే మిగతా 2లో


## శత్రువుల కళ్లు బైర్లుకమ్మే దెబ్బ కొట్టాం: సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని

- డీగో గార్షియా దీవిపై మేం దాడి చేయలేదు.. మా క్షిపణి పరిధి 2 వేల కిలోమీటర్లే
- పశ్చిమాసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని శత్రువులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.



పశ్చిమాసియా లో యుద్ధ మేఘాలు కమ్ముకున్న వేళ, ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని శత్రువులకు గట్టి హెచ్చరికలు జారీ చేశారు.ఇరాన్ కొత్త సంవత్సరం 'నౌరోజ్' వేడుకల సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మిగతా 2లో

## నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్



- ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకం, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు.
- విశాఖపట్నంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు.
- చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు చెందిన కళాకారులకు గౌరవం, గుర్తింపు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలంగా నిలిచిపోయిన ప్రతిష్ఠాత్మక నంది అవార్డులను త్వరలోనే పునఃప్రారంభిస్తామని మిగతా 2లో


## హైదరాబాద్ నిర్మాణంలో
# మా పాత్ర కీలకం

- పేదలకు అండగా సేవలు.. ధర్మప్రచారానికి పెద్దపీట
- శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలి
- హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు, నల్సార్, ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.
- గతంలో కేవలం మంజీరా నుంచే తాగునీరు వచ్చేదని పేర్కొన్నారు.
- కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నుంచి తాగునీరు తీసుకొచ్చామని తెలిపారు.
- అప్పట్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో హైదరాబాద్ పేరు ఉండేదని వివరించారు.
- హైదరాబాద్‌కు బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చానని పేర్కొన్నారు.
- హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఐఎస్‌బీలో సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ నిర్వహించారు.
- ఏఐ వినియోగం, విస్తరణ లక్ష్యంగా సదస్సులో చర్చించారు.

**హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు తీసుకువచ్చా**

**బిల్ గేట్స్ నుంచి బిల్ క్లింటన్ వరకు..**

**గ్రీన్ ఎనర్జీలో అగ్రగామిగా ఏపీ**



హైదరాబాద్‌కు అనేక విద్యాసంస్థలు, నల్సార్, ట్రిపుల్ ఐటీ తీసుకువచ్చానని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.గతంలో కేవలం మంజీరా నుంచే తాగునీరు వచ్చేదని పేర్కొన్నారు. కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నుంచి తాగునీరు తీసుకొచ్చామని తెలిపారు. అప్పట్లో ప్రతి అభివృద్ధి కార్యక్రమంలో హైదరాబాద్ పేరు ఉండేదని వివరించారు. హైదరాబాద్‌కు మిగతా 2లో

## రాజకీయ ఒత్తిళ్లతోనే బోట్లు వదిలిపెట్టారు: కాకాణి

కూటమి ప్రభుత్వం మత్స్యకారులపై అమానుషంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు.

రాష్ట్ర మత్స్యకారులు నిర్బంధించిన తమిళనాడు బోట్లను రాజకీయ లబ్ధి కోసం వదలిపెట్టేశారన్నారు నెల్లూరులో ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను ఎండగట్టారు.

తమిళనాడు నుంచి బోట్లు వచ్చి రాష్ట్ర మత్స్య సంపదని అక్రమంగా దోచుకుంటున్నాయని దీంతో రాష్ట్ర మత్స్యకారులు ప్రాణాలకు తెగించి నాలుగు బోట్లు పట్టుకున్నారన్నారు.



కూటమి ప్రభుత్వం మత్స్యకారులపై అమానుషంగా వ్యవహరిస్తుందని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర మత్స్యకారులు నిర్బంధించిన తమిళనాడు బోట్లను రాజకీయ లబ్ధి కోసం వదలిపెట్టేశారన్నారు ఆరోజు( ఆదివారం) నెల్లూరులో ఆయన ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం మిగతా 2లో

## రూపాయి పతనం.. సామాన్యుడిపై ధరల భారం



- రోజు రోజుకు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోందని, రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే 100కు చేరువవుతుండటం ఆందోళనకరమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు.
- పారిశ్రామిక ఇంధన ధరల పెరుగుదల కేవలం గణాంకాలు మాత్రమే కాదని, అవి రాబోయే భారీ ద్రవ్యోల్బణానికి స్పష్టమైన సంకేతాలని హెచ్చరిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.

రోజు రోజుకు దేశ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతోందని, రూపాయి విలువ మిగతా 2లో

## "చంద్రబాబు తప్పులను టీవీ5 ఛానల్ కప్పిపుచ్చుతుంది.

**బీఆర్ నాయుడు భక్తుల మనోభావాలను దెబ్బతీశారు'**

- భగవద్గీతపై బీఆర్ నాయుడు అహంకారంతో మాట్లాడారని.. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు.
- తిరుపతి ప్రతిష్టని చంద్రబాబు మంట కలిపారని.. బీఆర్ నాయుడు అసభ్య వీడియోలు బయటకు వచ్చిన తర్వాత కూడా ఆయనను ఎందుకు టీటీడీ ఛైర్మన్‌గా కొనసాగిస్తున్నారంటూ వరుదు కళ్యాణి ప్రశ్నించారు.



భగవద్గీతపై బీఆర్ నాయుడు అహంకారంతో మాట్లాడారని.. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి మండిపడ్డారు. మిగతా 2లో

## శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలి

**రాష్ట్ర వ్యాప్తంగా దొమ్మేడి జయంత్యోత్సవం**

- రాజమండ్రిలో రాష్ట్ర స్థాయి జయంతి
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వం
- సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు
- కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు.



కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, వారి ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని, ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా, అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలిపారు. మిగతా 2లో

## 48గంటల్లో హోర్ముజ్‌ను తెరవాలి.. లేదంటే నాశనమే

ఇరాన్‌లోని అతిపెద్ద విద్యుత్ కేంద్రాలతో పాటు పలు కీలక ప్లాంట్లను బాంబులతో నేలమట్టం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్ ద్వారా ఇరాన్‌కు అల్టిమేటం జారీ చేశారు. అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సేనలు ఈ కీలక సముద్ర మార్గాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. హోర్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచ చమురు సరఫరాలో దాదాపు ఐదో వంతు వ్యాపారం జరుగుతుంది. ఇరాన్ బెదిరింపుల కారణంగా ఈ మార్గంలో రాకపోకలు నిలిచిపోవడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దే బాధ్యత ఆ మార్గాన్ని ఉపయోగించుకునే ఇతర దేశాలదేనని, అమెరికా కేవలం రక్షకుడిగా ఉండబోదని ట్రంప్ స్పష్టం చేశారు. అయితే ఇరాన్ గనుక మొండిగా వ్యవహరిస్తే మాత్రం భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు కొరతను తగ్గించేందుకు ట్రంప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత శుక్రవారం నాటికి నౌకల్లో లోడ్ చేసిన ఇరాన్ చమురుపై ఆంక్షలను తాత్కాలికంగా తొలగిస్తున్నట్లు ప్రకటించింది. దీనివల్ల సుమారు 140 మిలియన్ బారెళ్ల చమురు గ్లోబల్ మార్కెట్లోకి అందుబాటులోకి వస్తుందని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ వెల్లడించారు. ఇది ఇంధన సరఫరాపై ఉన్న ఒత్తిడిని కొంతమేర తగ్గిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇరాన్ మరియు ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న ఈ పోరు ఇప్పుడు కొత్త మలుపు తిరిగింది. ఇరాన్ దళాలు తొలిసారిగా సుదూర లక్ష్యాలను ఛేదించే లాంగ్ రేంజ్ క్షిపణులను ప్రయోగించినట్లు ఇజ్రాయెల్ అధికారులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల యుద్ధం కేవలం మధ్యప్రాచ్యానికే పరిమితం కాకుండా ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించే ప్రమాదం ఉందని అంతర్జాతీయ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

### శత్రువుల కళ్లు బైర్లుకమ్మే దెబ్బ కొట్టాం: సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేని

ఈ సందేశాన్ని ఇరాన్ అధికారిక మీడియా ప్రసారం చేసింది. ఇందులో ఆయన మాట్లాడుతూ.. ఇరాన్ శత్రువులు పూర్తిగా ఓడిపోయారని ఆయన ప్రకటించారు. ఇరాన్ అగ్రశ్రేణి నాయకులను హతమార్చడం వల్ల దేశాన్ని లొంగదీసుకోవచ్చని శత్రువులు భావించారని, కానీ అది వారి ఘోర తప్పిదమని పేర్కొన్నారు. ఇరాన్ నాయకత్వాన్ని కూలదోయొచ్చని శత్రువులు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, ఇప్పుడు ఆ విషయం వారికి కూడా అర్థమైందని వ్యాఖ్యానించారు. శత్రువుల కళ్లు బైర్లుకమ్మేలా మేము దెబ్బ కొట్టామని ప్రకటించారు. ఇరాన్ ప్రజల మధ్య ఉన్న అచంచలమైన ఐకమత్యమే దేశాన్ని కాపాడిందని, ఏ శక్తీ తమను విడదీయలేదని మొజ్తబా ఖమేని కొనియాడారు. అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, హిందూ మహాసముద్రంలోని అమెరికా-బ్రిటన్ సంయుక్త సైనిక స్థావరం డీగో గార్సియాపై క్షిపణి దాడికి ప్రయత్నించామన్న ఆరోపణలను ఇరాన్ తీవ్రంగా ఖండించింది. ఈ దాడితో తమకు ఎలాంటి సంబంధం లేదని ఓ ఇరాన్ సీనియర్ అధికారి అల్ జజీరాకు స్పష్టం చేశారు. తమ క్షిపణుల పరిధి 2 వేల కిలోమీటర్లేనని ఉద్ఘాటించారు. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఇరాన్ సుమారు 4,000 కిలోమీటర్ల దూరంలోని డీగో గార్సియా లక్ష్యంగా రెండు బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. వాటిలో ఒకటి సాంకేతిక లోపంతో గాల్లోనే విఫలమవ్వగా, మరొకదాన్ని అమెరికా యుద్ధనౌక అడ్డుకున్నట్లు సమాచారం. ఈ దాడి వార్తలు నిజమైతే, ఇరాన్ క్షిపణి సామర్థ్యం అంచనాలను మించి పెరిగినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక చర్యకు అమెరికా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇరాన్‌లోకి భూతల దళాలను పంపేందుకు పెంటగాన్ సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దీనిపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, "నేను ఎక్కడికీ దళాలను పంపడం లేదు, ఒకవేళ పంపితే మీకు చెప్పను" అని తనదైన శైలిలో మాట్లాడారు. ఈ క్రమంలో, అమెరికా మధ్యప్రాచ్యానికి భారీగా సైనిక బలగాలను తరలిస్తోంది. కాలిఫోర్నియా నుంచి సుమారు 2,200 మంది మెరైన్లతో కూడిన మూడు యుద్ధనౌకలు ఇప్పటికే బయలుదేరాయి.

## నంది అవార్డులపై కీలక ప్రకటన చేసిన ఏపీ మంత్రి కందుల దుర్గేశ్

రాష్ట్ర సినిమాటోగ్రఫీ, పర్యాటకం, సాంస్కృతిక శాఖల మంత్రి కందుల దుర్గేశ్ స్పష్టం చేశారు. విశాఖపట్నంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక ప్రకటన చేశారు. చలనచిత్ర, టీవీ, నాటక రంగాలకు చెందిన కళాకారులకు గౌరవం, గుర్తింపు అందించడంలో ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు. విశాఖపట్నంలో సినిమా నిర్మాణానికి అనువైన లొకేషన్లు ఎన్నో ఉన్నాయని, వాటిని ప్రోత్సహించి నిర్మాణ సంస్థలను ఇక్కడికి ఆకర్షించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేశ్ వివరించారు. కూటమి ప్రభుత్వం కళాకారుల అభివృద్ధికి, సినిమా రంగం బలోపేతానికి కట్టుబడి ఉందని భరోసా ఇచ్చారు. నంది అవార్డుల ప్రదానోత్సవానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గద్దర్ ఫిల్మ్ అవార్డుల కార్యక్రమంలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ... కళాకారులను ప్రోత్సహించడంలో పొరుగు రాష్ట్రమైన ఏపీ కొంత వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో తాజాగా మంత్రి కందుల దుర్గేశ్ నంది అవార్డులపై ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. నంది నాటకోత్సవాలను కూడా తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ తాజా ప్రకటనతో తెలుగు సినీ, నాటక రంగాల్లోని కళాకారుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. అవార్డుల ఎంపిక ప్రక్రియ, జ్యూరీ కూర్పు, దరఖాస్తుల ఆహ్వానం వంటి పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా వెలువడతాయని పరిశ్రమ వర్గాలు ఆశిస్తున్నాయి.

## రూపాయి పతనం.. సామాన్యుడిపై ధరల భారం

డాలర్‌తో పోలిస్తే 100కు చేరువవుతుండటం ఆందోళనకరమని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ విమర్శించారు. పారిశ్రామిక ఇంధన ధరల పెరుగుదల కేవలం గణాంకాలు మాత్రమే కాదని, అవి రాబోయే భారీ ద్రవ్యోల్బణానికి స్పష్టమైన సంకేతాలని హెచ్చరిస్తూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ప్రభుత్వం దీనిని "సాధారణం" అని కొట్టి పారేయవచ్చు కానీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి అత్యంత భయానకంగా ఉందని రాహుల్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రూపాయి పతనం వల్ల ఉత్పత్తి, రవాణా ఖర్చులు పెరిగి, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు తీవ్రంగా దెబ్బతింటాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆర్థిక పరిణామాలు ప్రతి సామాన్య కుటుంబం జేబుపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయని రాహుల్ గాంధీ విశ్లేషించారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతాయని, విదేశీ పెట్టుబడులు దేశం నుండి వేగంగా వెనక్కి వెళ్లిపోవడం వల్ల స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ఒత్తిడి పెరుగుతుందని ఆయన హెచ్చరించారు. అంతేకాకుండా, ఎన్నికలు ముగిసిన వెంటనే పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను పెంచడానికి ప్రభుత్వం సిద్ధమవుతోందని, ఇది కేవలం సమయం కోసమే వేచి చూస్తున్న వ్యవహారమని ఆయన విమర్శించారు. మోదీ ప్రభుత్వానికి దేశ ఆర్థిక వ్యవస్థపై ఎటువంటి స్పష్టమైన వ్యూహం గానీ, దిశానిర్దేశం గానీ లేదని, కేవలం మాటలతో కాలం గడుపుతున్నారని రాహుల్ గాంధీ దుయ్యబట్టారు. "ప్రభుత్వం ఏం చెబుతోందనేది ప్రశ్న కాదు.. మీ కంచంలో ఏం మిగిలిందనేదే అసలైన ప్రశ్న" అంటూ రాహుల్ తన ట్వీట్ ద్వారా నిలదీశారు..

## ఇలాంటి వ్యక్తిని సంఘ బహిష్కరణ చేయాలి

చేయిస్తూ నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. కుటుంబ బాధ్యత, సామాజిక స్పృహ లేని ఇలాంటి వ్యక్తిని రాజకీయంగా ఓడించడం అనేది చిన్న మాట.. ఆయన్ను సమాజం నుంచే బహిష్కరించాలి" అని కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జగన్ తీరు రాష్ట్ర పరువును జాతీయ స్థాయిలో మంటగలుపుతోందన్నారు. కన్నతల్లి విజయమ్మను కోర్టుల పాలు చేస్తూ, తన పేటీఎం బ్యాచ్‌తో ఆమెపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టించడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. సొంత కుటుంబంలోని మహిళలకే రక్షణ ఇవ్వలేని వ్యక్తి, రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం భరోసా ఇస్తారని ప్రశ్నించారు. ఇది వారి ఇంటి వ్యవహారం కాదని, రాష్ట్రంలోని ప్రతి ఆడబిడ్డ మనోభావాలకు సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. ఒక రాష్ట్ర ఆడబిడ్డగా ఎవరికి అన్యాయం జరిగినా అండగా నిలవాల్సిన బాధ్యత టీడీపీపై ఉందని, జగన్ కుటుంబ సభ్యులకు కూడా తమ నైతిక మద్దతు ఉంటుందని తెలిపారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసి, 'ఉత్తుత్తి ఆంధ్ర'గా మార్చేశారని అప్పలనాయుడు ఆరోపించారు. అక్కడి వనరులను దోచుకున్నారు తప్ప, యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. కానీ, నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, యువనేత లోకేశ్, బీజేపీ నాయకత్వం రాష్ట్రానికి నాలుగు స్తంభాలుగా నిలబడి ప్రగతి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లోనే ఉత్తరాంధ్ర అభివృద్ధిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారని, అభివృద్ధి అంటే మాటలు కాదని, చేతల్లో చూపిస్తున్నామని ఆయన అన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తుంటే.. జగన్ ఓర్వలేక విషప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో ఉత్తరాంధ్ర దశ మారుతోందని కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మార్చేలా దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్‌కు ముఖ్యమంత్రి సోమవారం శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు.

### ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదు: సీపీఐ నారాయణ

చంద్రబాబు శుద్ధి చేస్తాడని ఆశించామని.. ఛైర్మన్‌ను రాజీనామా చేయమని బాబు ఎందుకు చెప్పడం లేదంటూ నారాయణ ప్రశ్నించారు. ఇలాంటి వాళ్లు టీటీడీ ఛైర్మన్‌గా ఉండకూడదంటూ మండిపడ్డారు. పశ్చిమాసియా ఉద్రిక్తతలపై నారాయణ స్పందిస్తూ.. "యుద్ధం ప్రపంచ మానవాళి మీద పడిందన్నారు. అమెరికాలోని కార్పొరేట్ కంపెనీల కోసం యుద్ధం జరుగుతున్నారు. ఆయిల్ కంపెనీను కార్పొరేట్లకు అప్పగించడానికే ఈ యుద్ధం.. వెనెజులను అమెరికా స్వాధీనం చేసుకోవడంతో రూ. 50వేల కోట్లు భారం మనపై పడింది. ఇరాక్‌లో అణుబాంబుల పేర్లతో ఆయిల్ కోసం దాడులు చేస్తున్నారు. కోటి మంది భారతీయులు గల్ఫ్ దేశాల్లో చిక్కున్నారు. ఐక్యరాజ్య సమితిలో ఐక్యత లేకుండా పోయింది. యుద్ధం కారణంగా టూరిజం దెబ్బతింది. డాలర్ 100 రూపాయల దగ్గరకు చేరింది. ఆయిల్ రేట్లు భారీగా పెరుగుతున్నాయి. ఆయిల్ రేట్లు పెరిగితే అన్ని రేట్లు పెరుగుతాయి. యుద్ధం వల్ల దేశం ప్రత్యక్షంగా అతలాకుతలం అవుతుంది. మోదీ ట్రంప్‌కి సలహా ఇచ్చి యుద్ధం ఆపమని చెప్పాలి" అని నారాయణ సూచించారు

# హైదరాబాద్ నిర్మాణంలో మా పాత్ర కీలకం

బిల్ క్లింటన్‌ను తీసుకొచ్చానని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఐఎస్‌బీలో సౌత్ ఏసియా లెర్నింగ్ సమ్మిట్ నిర్వహించారు. ఏఐ వినియోగం, విస్తరణ లక్ష్యంగా సదస్సులో చర్చించారు. ఈ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. 1990 తర్వాత మన దగ్గర ఇంటర్నెట్ ప్రారంభమైందని సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. దేశంలో 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమయ్యాయని చెప్పుకొచ్చారు. అప్పటికీ వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఏపీ ఉందని గుర్తుచేశారు. 1995 నుంచి నాలెడ్జ్ ఎకానమీగా ఏపీ ఉందని వెల్లడించారు. ఐటీ కంపెనీలు తెచ్చేందుకు అనేకమందితో చర్చించానని అన్నారు. భారత్‌లో కంపెనీలు పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ ఆఫీస్ పెట్టాలని బిల్‌గేట్స్‌ను కోరానని అన్నారు. మ్యాథ్స్, ఇంగ్లిష్‌లో భారతీయులకు మంచి పట్టు ఉందని చెప్పానని వెల్లడించారు. హైదరాబాద్‌కు ఐఎస్‌బీ తీసుకురావడానికి ఎంతో కృషి చేశానని తెలిపారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టు కోసం 5 వేల ఎకరాలు సేకరించామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అభివృద్ధి ఒక్కటే ఎన్నికల్లో గెలిపించదని, కానీ సమాజ మార్పునకు సాంకేతికతే మూలమని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వేదికగా సౌత్‌ఏషియా లెర్నింగ్ సమ్మిట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ూ× వినియోగం, డేటా భద్రత, భవిష్యత్తు సాంకేతికతలపై చంద్రబాబు ప్రసంగం చేశారు. ముప్పై ఏళ్ల క్రితమే ఐటీ రంగంపై దృష్టి సారించామని చెప్పారు. ప్రస్తుతం ప్రపంచం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, స్పేస్ టెక్నాలజీ దిశగా అడుగులు వేస్తోందని చంద్రబాబు తెలిపారు. డ్రోన్లు, ఎయిర్ అంబులెన్స్‌ల విస్తరణ వేగంగా జరుగుతోందని, ప్రస్తుత యుద్ధాల్లో డ్రోన్ టెక్నాలజీ పాత్రను ప్రపంచం గమనిస్తోందని చెప్పారు. డేటా సెంటర్లు, పాలసీల రూపకల్పన ద్వారా ఏపీని అగ్రస్థానంలో నిలుపుతామని చంద్రబాబు పేర్కొన్నారు. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చడంలో తాము చాలా కష్టపడ్డామని గుర్తిచేసిన సీఎం చంద్రబాబు ఐఎస్‌బీని హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు ఎంతో కృషి చేశామన్నారు. శంషాబాద్ విమానాశ్రయం కోసమూ 5 వేల ఎకరాల భూసేకరణ చేశామని గుర్తు చేశారు. నల్సార్, ట్రిపుల్ ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థలను సైతం తామే ఏర్పాటు చేశామన్నారు. కేవలం 9 నెలల్లోనే కృష్ణా నది నీటిని హైదరాబాద్‌కు తీసుకువచ్చి తాగునీటి సమస్యను పరిష్కరించిన తీరును చంద్రబాబు వివరించారు. హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిన అరుదైన సందర్భాలున్నాయని చంద్రబాబు గుర్తు చేశారు. ఢిల్లీ వెళ్లి బిల్ గేట్స్‌ను కలిసి భారతీయులకు గణితం, ఇంగ్లీష్‌పై ఉన్న పట్టును వివరించానని ఆయన చెప్పారు. హైదరాబాద్‌లో కార్యాలయం పెట్టేలా ఒప్పించానని చంద్రబాబు తెలిపారు. అప్పట్లో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ ఆహ్వానం లేకుండానే హైదరాబాద్ వచ్చారని, ఆయన సూచనతోనే టోనీ బ్లెయిర్ సైతం నగరాన్ని సందర్శించారని చంద్రబాబు గుర్తు చేశారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి చేతుల మీదుగా హైటెక్ సిటీ ప్రారంభోత్సవం జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యుత్ సంక్షోభం నుంచి మిగులు విద్యుత్ సాధించే వరకు ఏపీ పయనించిందని, ప్రస్తుతం సోలార్, విండ్, గ్రీన్ ఎనర్జీ రంగాలను ప్రోత్సహిస్తున్నట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. గ్రీన్ ఎనర్జీ వినియోగంలో దక్షిణాదిలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉందని ఆయన పేర్కొన్నారు. 2014-19 మధ్య ఎన్నో సంస్కరణలు తెచ్చామని, ఇప్పుడు మళ్లీ అభివృద్ధి, సంక్షేమాలను సమతూకంలో ముందుకు తీసుకెళ్తున్నామని చంద్రబాబు తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి కొలువై ఉన్న తిరుమల క్షేత్ర పవిత్రతను కాపాడటం, భక్తుల మనోభావాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమలలో శనివారం ఆయన టీటీడీ ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, భక్తుల విశ్వాసాన్ని మరింతగా చూరగొనేలా, పారదర్శకమైన, అత్యున్నత ప్రమాణాలతో కూడిన సేవలు అందించాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. సామాన్య భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగించాలని ముఖ్యమంత్రి సూచించారు. టెక్నాలజీ సహాయంతో భక్తుల రద్దీని సమర్థవంతంగా నియంత్రించి, వారికి సులభంగా, త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించాలని ఆదేశించారు. ఇది భక్తులపై మానసిక ఒత్తిడిని తగ్గించడమే కాకుండా, దర్శన ప్రక్రియలో పారదర్శకతను పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడొద్దని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. ప్రసాదాల తయారీలో వినియోగించే నెయ్యి, ఇతర ముడి సరుకుల నాణ్యతను పరీక్షించేందుకు ఏర్పాటు చేసిన అత్యాధునిక ల్యాబ్‌ను పటిష్టంగా నిర్వహించాలని, కల్తీకి ఏమాత్రం ఆస్కారం ఇవ్వరాదని స్పష్టం చేశారు. తాను స్వయంగా కొందరు భక్తులను కలిసినప్పుడు వారు ప్రసాదం నాణ్యతపై పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారని, ఆ నమ్మకాన్ని నిరంతరం కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని గుర్తుచేశారు. "పేదల సేవయే భగవంతుని సేవ" అనే స్ఫూర్తితో టీటీడీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. టీటీడీ ఆధ్వర్యంలోని స్విమ్స్, బర్డ్, శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయ వంటి వైద్య సంస్థల ద్వారా అందిస్తున్న సేవలపై ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. అరుదైన వ్యాధులతో బాధపడే పేద రోగుల చికిత్స కోసం ప్రాణదానం ట్రస్ట్ ద్వారా నెలకు అదనంగా రూ.1 కోటి నిధులను సమకూరుస్తున్నట్లు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. దివంగత ఎన్టీఆర్ హయాంలో ప్రారంభమైన అన్నదానం కార్యక్రమాన్ని టీటీడీ పరిధిలోని 57 ఆలయాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నారని, త్వరలోనే మరో 4 ఆలయాల్లో ప్రారంభిస్తామని అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని ఇతర ప్రధాన దేవాలయాల్లో కూడా అమలు చేసేలా చూడాలని సీఎం సూచించారు. తిరుమల కొండపై శ్రీవారి సేవకుల సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. అన్నదానం, క్యూలైన్ల నిర్వహణ వంటి కీలక విభాగాల్లో వారి సేవలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, పలువురు ప్రజాప్రతినిధులు, టీటీడీ ఉన్నతాధికారులు, తిరుపతి జిల్లా కలెక్టర్, ఎస్పీ తదితరులు పాల్గొన్నారు.

# అధికార పీఠంపై 25 ఏళ్లు... ప్రధాని మోదీకి సెల్యూట్ చేస్తున్నా

దీనిపై ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తనదైన శైలిలో స్పందించారు. ఈ చారిత్రక ఘనత సాధించిన ప్రధాని మోదీకి సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలిపారు. భారతదేశ చరిత్రలోనే సుదీర్ఘకాలం పాటు ప్రభుత్వాధినేతగా పనిచేసిన వ్యక్తిగా మీరు సరికొత్త జాతీయ రికార్డును నెలకొల్పిన ఈ చారిత్రక సందర్భంలో మీకు నా హృదయపూర్వక అభినందనలు. ఏకంగా 8,931 రోజులు అధికారంలో కొనసాగడం అనేది ఒక అద్భుతమైన, అసాధారణమైన మైలురాయి. దశాబ్దాలుగా ప్రజాసేవ, దేశ నిర్మాణం పట్ల మీకున్న అచంచలమైన నిబద్ధతకు, అంకితభావానికి ఈ ఘనత అద్దం పడుతోంది. మీ అవిశ్రాంత నాయకత్వం, స్పష్టమైన దార్శనికత, భారతదేశ ప్రగతిపై మీకున్న ఏకాగ్రత దేశవ్యాప్తంగా లక్షలాది మందిలో స్ఫూర్తిని నింపుతూనే ఉన్నాయి. అయ్యా, ఈ చారిత్రాత్మక విజయం సాధించినందుకు మీకు మరోసారి మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన మరో కీలక హామీని ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ నెరవేర్చారు. ప్రముఖ సంఘ సంస్కర్త, శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలకు ముందు లోకేశ్ చేపట్టిన పాదయాత్రలో ఈ మేరకు హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ హామీని అమలు చేస్తామని లోకేశ్ అప్పట్లో ప్రకటించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ తాజాగా ఉత్తర్వులు వెలువడ్డాయి. దీని ప్రకారం, ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ శాఖలు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నాయి. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి, శెట్టిబలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్త. శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, 19వ శతాబ్దం తొలినాళ్లలోనే అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతగానో పాటుపడ్డారు. విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారు. ఆయన సేవలను గౌరవిస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఆదిలాబాద్ మార్కెట్ యార్డుకు వెళ్లానన్నారు. ఆ ముందురోజే ఆదిలాబాద్ జిల్లా ఆర్లీ(బీ)కి గ్రామానికి చెందిన తుడుం గణపతి తన పంట కష్టాలను చెప్పుకుంటూ మీడియాముందు కన్నీటి పర్యంతమయ్యాడని గుర్తుచేశారు. నాలుగు రోజులుగా మార్కెట్ యార్డులో ఉంటున్నా తన సోయాబీన్ పంటను కొనడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడన్నారుకాంగ్రెస్ సర్కారు ఇట్లాగే పంటను కొనకుండా వేధిస్తే, తనకు మరణం తప్ప మరోమార్గం లేదని రోదించాడని తెలిపారు. ఆ తర్వాత కూడా గణపతికి రుణమాఫీ కాక, రైతుభరోసా రాక, అప్పుల బాధ తీవ్రమై మూడు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. గణపతిది ఆత్మహత్య కాదని, ముమ్మాటికీ రేవంత్ సర్కారు చేసిన హత్యేనని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్రంలో రైతుబంధు పాలనపోయి.. రాబందుల పాలన వచ్చిందని విమర్శించారు. రు గ్యారంటీల పేర్లు చెప్పి అడ్డగోలుగా ఓట్లు వేయించుకొని రాష్ట్రంలోని అన్నివర్గాలను మోసం చేసిన ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ప్రైవేట్ మెంబర్ బిల్లు ప్రవేశపెడుతున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ భవన్‌లో పార్టీకి చెందిన న్యాయ నిపుణుల బృందం, లీగల్ సెల్‌తో సమావేశం అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కోసం ఈ ప్రైవేట్ మెంబర్ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తొలిరోజే ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీల అమలు ఫైలుపై సంతకం చేశారని.. అభయహస్తం చట్టానికి మార్గాన్ని సుగమం చేస్తూ తొలి ఫైల్‌పై సంతకం చేశారని.. తర్వాత సంతకం పెడుతూ ఫొటోలకు ఫోజులు ఇచ్చారని.. అల్టిమేట్‌గా సంతకం పెట్టారని ఆరోపించారు. వారం రోజుల తర్వాత అప్పటి రాష్ట్ర గవర్నర్‌తో అసెంబ్లీ ఉభయ సభల సమావేశంలో ఫైల్‌పై సంతకం అయిందని చెప్పించారని అన్నారు. కానీ, 800 రోజులైనా 6 గ్యారంటీల అమలకు అతీగతి లేకుండాపోయిందన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వచ్చే శుక్రవారం ఉభయ సభల్లోనూ ఈ బిల్లు ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. స్పీకర్ కార్యాలయాన్ని, మండలిలో ఛైర్మన్ కార్యాలయంలో కలిసి ఈ బిల్లును అనుమతించాలని కోరుతామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే వెంటనే ఈ బిల్లును సభలో అనుమతించాలన్నారు. గతంలో ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో ప్రైవేటు మెంబర్ బిల్లును ప్రభుత్వం ఆమోదించి ప్రజల పట్ల చిత్తశుద్ధిని చాటుకుందని తెలిపారు.

## శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలి

శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహించాలని నిర్ణయించడంపై సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ కు ఆమె ధన్యవాదాలు తెలియజేస్తూ, ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కోనసీమ ప్రాంతానికి చెందిన స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి... శెట్టి బలిజ సమాజంలో విద్య, ఐక్యత, ఆత్మగౌరవం కోసం విశేషంగా కృషి చేసిన గొప్ప సంస్కర్తని కొనియాడారు. విద్య ప్రాముఖ్యతను చాటిచెప్పి, సామాజిక చైతన్యానికి బాటలు వేశారన్నారు. కోనసీమలో అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధికి, ఆత్మగౌరవం కోసం పోరాడిన యోధుడన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో వయోజన విద్యకు కృషి చేసిన మేధావి అని కొనియాడారు. ఆయన చేసిన సేవలను భవిష్యత్తరాలకు తెలియజేయాలన్న లక్ష్యంతో దొమ్మేటి జయంతిని అధికారికంగా నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారన్నారు. ఎన్నికల ముందు నిర్వహించిన పాదయాత్రలో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని అప్పట్లో మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఏటా మార్చి 23న అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించనున్నారన్నారు. సోమవారం రాజమండ్రిలో దొమ్మేటి వెంటకరెడ్డి రాష్ట్రస్థాయి జయంతిని నిర్వహించనున్నట్లు తెలిపారు. మాట తప్పని నాయకుడంటూ మంత్రి లోకేశ్ పై మంత్రి సవిత ప్రశంసలు కురిపించారు. శెట్టి బలిజల పితామహుడిగా పేరుగాంచిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని అధికారికంగా నిర్వహించడంపై ఆ ప్రకటనలో సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ సంక్షోభం వల్ల తలెత్తే పరిణామాలను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉంటూనే, శాంతి స్థాపన కోసం దౌత్య ప్రయత్నాలను ముమ్మరం చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రపంచం ఒక క్లిష్టమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, యుద్ధ వాతావరణం వల్ల అంతర్జాతీయ శాంతికి విఘాతం కలుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. "యుద్ధం దేనికీ పరిష్కారం కాదు.. చర్చలు, దౌత్యంతోనే సమస్యలను పరిష్కరించుకోవాలి" అని ప్రధాని మోదీ గతంలో చెప్పిన మాటలను రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తగ్గించేందుకు అన్ని దేశాలు దౌత్యపరమైన చొరవ చూపాలని కోరారు. యుద్ధం కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన (జతీబంవ గాఅశ్రీ) మరియు ఎరువుల (ఖీవతీఅశ్రీఱఓవతీం) ధరలు పెరిగే ప్రమాదం ఉందని, ఈ సంక్షోభం భారత్‌పై పడకుండా ప్రధాని మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని, ఉద్రిక్తతలను తగ్గించేందుకు అవసరమైన అన్ని రకాల దౌత్య ప్రయత్నాలకు భారత్ మద్దతు ఇస్తుందని రక్షణ మంత్రి పునరుద్ఘాటించారు. ఆధునిక యుద్ధాలు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలను, సైబర్ స్పేస్‌ను దెబ్బతీస్తున్నాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

# "చంద్రబాబు తప్పులను టీవీ5 ఛానల్ కప్పిపుచ్చుతుంది.

తిరుపతి ప్రతిష్టని చంద్రబాబు మంట కలిపారని.. బీఆర్ నాయుడు అసభ్య వీడియోలు బయటకు వచ్చిన తర్వాత కూడా ఆయనను ఎందుకు టీటీడీ చైర్మన్‌గా కొనసాగిస్తున్నారంటూ వరుదు కళ్యాణి ప్రశ్నించారు. "చంద్రబాబు తప్పులను టీవీ5 ఛానల్ కప్పిపుచ్చుతుంది. అందుకే బీఆర్ నాయుడును టీటీడీ చైర్మన్‌గా తొలగించలేదు. ఒక చేతగాని వ్యక్తిని టీటీడీ చైర్మన్‌గా చంద్రబాబు నియమించారు. బీఆర్ నాయుడు వైఫల్యం వల్లే క్యూలైన్‌లో భక్తులు చనిపోయారు. భగవంతుడు అంటే భక్తి లేని వ్యక్తి బీఆర్ నాయుడు. ప్రసాదంలో నాణ్యత లేదని కూటమినేతలే చెప్తున్నారు" అంటూ వరుదు కళ్యాణి దుయ్యబట్టారు. "మహిళలను మోసం చేసే దుర్మార్గుడిని ఎందుకు టీటీడీ చైర్మన్‌గా నియమించారు. టీటీడీ ఫుడ్ సేఫ్టీ విభాగం వైఎస్ జగన్ హయాంలో ఏర్పాటు చేశారు.. హిందూ ద్రోహి చంద్రబాబు. విజయవాడ నడిబొడ్డున 40 దేవాలయాలను కూల్చారు" అంటూ కళ్యాణి మండిపడ్డారు. ద నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటనలో బీఆర్ నాయుడును వెంటబెట్టుకొని తిరిగి భక్తుల మనోభావాలకు దెబ్బతీశారు. బీఆర్ నాయుడిపై మహిళల పట్ల అసభ్య ప్రవర్తన ఆరోపణలు ఉన్నప్పటికీ ఆయన్ను టీటీడీ చైర్మన్‌గా నియామించారు. అశ్లీల వీడియోలు బయటకు వచ్చినా కూడా ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరం. ప్రభుత్వం అండదండల వల్లే బీఆర్ నాయుడు అహంకారంగా వ్యవహరిస్తున్నారు. ఆయన చైర్మన్‌గా ఉండటంతో టీటీడీ నిధుల వినియోగంలో అవకతవకలు జరిగే అవకాశం ఉంది. నెయ్యి టెండర్ ధరలను పెంచడం ద్వారా దేవస్థానం నష్టం జరిగిందని విమర్శ కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయలేక పాలనా వైఫల్యాల నుంచి తప్పించుకునేందుకు టీవీ5 సంస్థ ద్వారా అసత్యాలు ప్రచారం చేసుకుంటున్నారు తిరుమలలో భక్తులకు సరైన సౌకర్యాలు లేవు, దర్శన వ్యవస్థలో లోపాలు తొక్కిసలాట ఘటనలు, భద్రతా లోపాలు ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం ప్రముఖులకు త్వరిత దర్శనం, సాధారణ భక్తులకు ఇబ్బందులు అన్యాయం చంద్రబాబు కుటుంబ కార్యక్రమాల్లో బీఆర్ నాయుడి పాల్గొనడం తప్పుడు సందేశం వెంటనే బీఆర్ నాయుడిని టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించాలని వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు. మండిపడ్డారు. బీఆర్ఎస్ కృషి ఫలితమే పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ అని, దానిని ఆదివారం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తున్నారని అన్నారు. కానీ, ప్రజల మనోఫలకాల మీద తమ పేరు ఎప్పటికీ ఉంటుందన్నారు. సిద్దిపేట జిల్లాలో పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి ముందే జిల్లాకు మంజూరై, రద్దు చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.1,070 కోట్ల నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రాజకీయ ఒత్తిళ్లతోనే బోట్లు వదిలిపెట్టారు: కాకాణి

చేస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను ఎండగట్టారు. తమిళనాడు నుంచి బోట్లు వచ్చి రాష్ట్ర మత్స్య సంపదని అక్రమంగా దోచుకుంటున్నాయని దీంతో రాష్ట్ర మత్స్యకారులు ప్రాణాలకు తెగించి నాలుగు బోట్లు పట్టుకున్నారన్నారు. అంత కష్టపడి వాటిని పట్టుకుంటే మంత్రి నారా లోకేశ్ ఆదేశాలతో వాటిని వదిలిపెట్టారని తెలిపారు. బీదా మస్తాన్ రావ్, కావలి సీఐ కలిసి ఈ ఆపరేషన్ అమలు చేశారు. మత్స్యకార గ్రామ పెద్దకాపు తాతయ్య వీడియోలో చాలా స్పష్టంగా క్లియర్ వీరి పాత్ర కనబడుతుందన్నారు. తమిళనాడు రాజకీయ ఒత్తిళ్లతోనే చంద్రబాబు, లోకేష్ ఈ దారుణానికి ఒడిగట్టారన్నారు. పోలీసులను ఉపయోగించి పక్క ప్లాన్ అమలు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం చేసిన దారుణంతో మత్స్యకారులు ఆవేశంతో రగిలిపోతున్నారని ఈ ఘటనపై గళం విప్పుతున్న మత్స్యకారులను బెదిరింపులకు గురిచేస్తున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హయాంలో మత్స్యకారుల భవిష్యత్తు కోసం ప్రత్యేక హార్బర్ నిర్మాణాలు చేపట్టారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వాటిని సైతం ప్రైవేటుపరం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మాజీ మంత్రి ఆరోపించారు. పోలీస్ మార్క్ రాజకీయాలు నెల్లూరు జిల్లాలో రాజ్యమేలుతున్నాయని మంత్రి లోకేష్ పర్యటనకు మత్స్యకారుడు అయిన సర్పంచ్ కు ఆహ్వానం లేదని దుయ్యబట్టారు. శిలాఫలకంలో మత్స్యకార సామాజిక వర్గాలను చెందిన సర్పంచ్ పేరు వేయడానికి ప్రభుత్వానికి నామోషీగా ఉందన్నారు. తమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మత్స్యకారులకు అండగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని ఏదేమైనా అపహరించుకపోయిన బోట్లను యధాస్థానంలో పెట్టే వరకూ వైఎస్సార్‌సీపీ పోరాటం కొనసాగిస్తుందని మాజీ మంత్రి కాకాణి స్పష్టం చేశారు. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడానికి వ్యతిరేకంగా ఇవాళ(మార్చి 20, శుక్రవారం) వైఎస్సార్‌సీపీ చలో జువ్వలదిన్నె కార్యక్రమాన్ని చేపట్టింది. చలో జువ్వలదిన్నెకు పిలుపునిచ్చిన వైఎస్సార్‌సీపీ.. జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ప్రైవేట్‌పరం కాకుండా నిరసనలు చేపట్టనుంది. కావలి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరగనుంది. మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొననున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌కు 70 ఎకరాల స్థలాన్ని సేకరించి అభివృద్ధి చేశారని మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అన్నారు. 29.5 ఎకరాల భూమిని ప్రైవేట్ సంస్థ అయిన సాగర్ డిఫెన్స్ సంస్థకు అప్పజెప్పడం మంచి పద్ధతి కాదన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు తాము, తమ పార్టీ వ్యతిరేకం కాదన్నారు. వారికి స్థలాన్ని వేరేచోట ఇచ్చి స్థానిక ప్రజలకు ఉపాధి కల్పిస్తే మంచిదన్నారు. కానీ హార్బర్ కోసం సేకరించిన స్థలాన్ని ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడాన్ని వైఎస్సార్‌సీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు ఎమ్మిగనూరులో కమిటీ ఎన్నిక






- ఘనంగా జయంతి నిర్వహణకు సన్నాహాలు ప్రారంభం

**ఎమ్మిగనూరు, మార్చి 22 (స్ఫూర్తి పత్రిక):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఎమ్మిగనూరు పట్టణంలో జయంతి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 14న నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సంబంధించి ఆదివారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశం కమిటీ కన్వీనర్ యస్. దేవ సహాయం, కోర్ కమిటీ సభ్యులు ఎల్.ఐ.సి. పరిగెల భాస్కర్, జి. ఆనంద్ చైతన్య మాదిగ, కదిరికోట ఆదెన్న, ఆరెకంటి భాస్కర్ ఆధ్వర్యంలో జరిగింది. జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్‌గా ఎర్రకోట గ్రామానికి చెందిన డా. సంకుల మహాలింగప్పను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ చైర్మన్‌లుగా హెల్త్ డిపార్ట్‌మెంట్ సూపర్వైజర్ యం. సురేష్ వరప్రసాద్, కలుగొట్ల గ్రామానికి చెందిన మాల రాజా రమేష్‌లను ఎంపిక చేశారు. అదేవిధంగా కమిటీ సభ్యులుగా డా. డి. బాలయ్య, ఎరుకల కృష్ణ, రుద్రాక్షల పెద్దయ్య, యస్. రాజు, ఉసేని, కనకవీడు రాజు, రుద్రాక్షల దస్తగిరి, గంజహల్లి మహదేవ్, సుమాల అంతోని, ముగతి నరసన్న, గుడికల్ స్వామి దాసు, సప్పోగు తిమ్మన్న, గంధాలం దుబ్బన్న, సుమాల రాజు, అల్వాల నాగరాజు, కరుణాకర్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను శాలువాలు కప్పి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు హాలహర్వి దావీదు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్, ఆర్ అండ్ బి సూపర్వైజర్ ప్రభు కుమార్, మాజీ కౌన్సిలర్ ఇప్పే నరసప్ప, పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ జయంతిని అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, వేలాది మంది పాల్గొనేలా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

## నేరప్రవర్తనకు స్వస్తి పలకాలి...
# రౌడీ షీటర్లకు దేవనకొండ పోలీసుల కౌన్సిలింగ్

- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరిక
- సత్ప్రవర్తనతో జీవించాలని సూచన



**దేవనకొండ, మార్చి 22 (స్ఫూర్తి పత్రిక):** జిల్లాలో నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దేవనకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, నేరచరిత్ర గలవారికి కౌన్సిలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ సిఐ వేణుగోపాల్ పాల్గొని రౌడీ షీటర్లకు, నేరప్రవర్తన కలిగిన వ్యక్తులకు పలు సూచనలు చేశారు. సత్ప్రవర్తనతో జీవిస్తూ నేరప్రవర్తనకు పూర్తిగా దూరంగా ఉండాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనకుండా సమాజంలో బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని సూచించారు. ఇకపై ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవనకొండ పోలీస్ కానిస్టేబుల్ రవికుమార్, సిబ్బంది చెన్నయ్య, కానిస్టేబుల్ శివుడు, హోంగార్డులు పాల్గొన్నారు.

## వివాహం జీవితానికి కొత్త ఆరంభం...
# అరికేరలో పెళ్లి వేడుకల్లో పాల్గొన్న సురేందర్ రెడ్డి


- నూతన దంపతులకు ఆశీర్వాదాలు
- కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా
- పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు



**ఆలూరు, మార్చి 22 (స్ఫూర్తి పత్రిక):** ఆలూరు నియోజకవర్గంలోని అరికేర గ్రామంలో నిర్వహించిన వివాహ కార్యక్రమానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. మండల పార్టీ నాయకుడు వీరేష్ సోదరుని వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వివాహం అనేది ప్రేమ, పరస్పర విశ్వాసంతో ప్రారంభమయ్యే జీవితంలోని ముఖ్యమైన ఘట్టమని పేర్కొన్నారు. నూతన దంపతులు కలకాలం సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలోని పార్టీ నాయకులు, యువకులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. పార్టీ కార్యకర్తలు ఎదుర్కొనే సమస్యలపై స్పందిస్తూ, ఏ పరిస్థితుల్లోనైనా కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. పార్టీని నమ్ముకున్న వారికి అన్యాయం జరగదని పేర్కొంటూ నాయకత్వంపై నమ్మకం ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి కురువ శశికళ కృష్ణమోహన్, చిప్పగిరి మండల కన్వీనర్ మారయ్య, హొళగుంద మండల కన్వీనర్ షఫీ, ఎంపీటీసీ దేవరాజు, సీనియర్ నాయకులు కేశం వెంకటరెడ్డి, శేషాద్రి రెడ్డి, రాఘవేంద్ర రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మల్లికార్జున, ఓబులేసు, రాజశేఖర్, మోదీన్ భాష, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండలో బీజేపీ మోర్చాలకు
# కొత్త మండల అధ్యక్షుల నియామకం


- ఓబీసీ, కిసాన్, ఎస్టీ మోర్చాలకు కొత్త నాయకత్వం
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని నూతన నాయకుల హామీ




**పత్తికొండ, మార్చి 22 (స్ఫూర్తి పత్రిక):** పత్తికొండ మండలంలో భారతీయ జనతా పార్టీ వివిధ మోర్చాలకు కొత్త మండల అధ్యక్షులను నియమించారు. ఈ సందర్భంగా పత్తికొండ పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు నూతనంగా ఎంపికైన వారికి నియామక పత్రాలను అందజేశారు. పత్తికొండ అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు, మండల అధ్యక్షుడు కరణం నరేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా ఉప్పర రవీంద్ర కుమార్ (రవి), కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడిగా కరణం శ్రీరాములు, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా హరీష్ నాయక్‌ను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడంలో కృషి చేస్తామని తెలిపారు. మండలంలో పార్టీని మరింత బలోపేతం చేసి రాబోయే ఎన్నికల్లో విజయానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలను చైతన్యపరచి, యువత, రైతులు, వివిధ సామాజిక వర్గాలను పార్టీ వైపు ఆకర్షించేలా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దండి మల్లికార్జున, స్టేట్ కౌన్సిల్ సభ్యుడు పూనా మల్లికార్జున, అధికార ప్రతినిధి బ్రహ్మయ్య, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సీసీ రంగన్న, మండల ప్రధాన కార్యదర్శి మాలేఖరి వీరేష్, తుగ్గలి మండల అధ్యక్షుడు లక్ష్మన్న, మద్దికేర మండల అధ్యక్షుడు శంకర్ బాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు రామ్మోహన్, శంకరయ్య చారి తదితరులు పాల్గొన్నారు. నూతన అధ్యక్షులకు పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇంటి గ్యాస్ దారి మళ్లిందా?...
# దేవనకొండలో కొరతపై పెద్ద ప్రశ్న

- అధికారులు కొరత లేదంటూ హామీ... గ్రౌండ్‌లో మాత్రం వేరే దృశ్యం
- తనిఖీలు లేకపోవడమే కారణమంటూ ప్రజల ఆందోళన




**దేవనకొండ, మార్చి 22 (స్ఫూర్తి పత్రిక):** దేవనకొండ మండలంలో గ్యాస్ సిలిండర్ల కొరతపై వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో, సరఫరా పరిస్థితులపై పలు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత అధికారులు గ్యాస్ కొరత లేదని, అవసరానికి సరిపడా సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని చెబుతున్నప్పటికీ, స్థానికంగా కనిపిస్తున్న పరిస్థితులు మాత్రం భిన్నంగా ఉన్నాయన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా మండలంలోని పలు ప్రాంతాల్లో చిన్న హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రోడ్‌సైడ్ బంకుల్లో గృహ వినియోగ సిలిండర్లు వినియోగిస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. సాధారణంగా కమర్షియల్ అవసరాలకు వేరు సిలిండర్లు వినియోగించాల్సి ఉన్నప్పటికీ, గృహ సిలిండర్ల వినియోగం జరుగుతోందన్న చర్చ విస్తృతంగా వినిపిస్తోంది. అధికారులు కమర్షియల్ అవసరాలకు అదనపు కోటా కేటాయించినట్లు చెబుతున్నప్పటికీ, వాస్తవ పరిస్థితుల్లో మాత్రం పలు హోటళ్లలో గృహ సిలిండర్లు వినియోగం జరుగుతోందని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో గృహ వినియోగదారులకు గ్యాస్ సకాలంలో అందకపోవడం సహజమని వారు అభిప్రాయపడుతున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గ్యాస్ బుకింగ్ చేసిన తర్వాత కూడా రోజులు గడిచినా సిలిండర్లు అందకపోవడం గమనార్హంగా మారింది. గ్యాస్ ఏజెన్సీలను సంప్రదించినప్పటికీ స్పష్టత లభించడం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులకు ప్రధాన కారణం తనిఖీల లోపమనే అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. గృహ సిలిండర్ల వినియోగం నిబంధనలకు అనుగుణంగా జరుగుతోందా లేదా అన్న దానిపై సంబంధిత అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించకపోవడం వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పడుతున్నాయన్న చర్చ జరుగుతోంది. గ్యాస్ సరఫరా వ్యవస్థలో పారదర్శకత, క్రమబద్ధత కోసం సంబంధిత శాఖలు వెంటనే స్పందించి వినియోగంపై సమగ్ర తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గృహ వినియోగదారులకు సకాలంలో సిలిండర్లు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు




# జయహో జితేంద్ర..!

లిక్కర్ కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రిగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత ప్రభృతులు అప్పట్లో అరెస్టయి సుదీర్ఘంగా జైల్లో ఉండటం సంచలనం సృష్టించగా, ఇప్పుడా కేసులో కనీస ప్రాథమిక సాక్ష్యాధారాలు కూడా లేవని, ఊహాజనిత కథలతో కేసు కట్టారని నిందితులు అందరినీ నిర్దోషులుగా ప్రకటిస్తూ ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పు అంతకంటే సంచలనం కలిగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థులను సీబీఐ--ఈడీ కేసులతో వేధిస్తున్నారంటూ గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న నేపథ్యంలో వెలువడిన ఈ తీర్పు అనేక మౌలిక ప్రశ్నలను లేవనెత్తుతోంది. చేయని నేరానికి తనను ఆరు నెలల పాటు జైల్లో నిర్బంధించి అవినీతిపరుడిగా ముద్ర వేశారని తీర్పు అనంతరం కేజ్రీవాల్ విలపించగా, ప్రాథమిక సాక్ష్యాలు కూడా లేకుండా కేసు కట్టిన సీబీఐకి చెందిన దర్యాప్తు అధికారిపై శాఖాపరమైన విచారణ జరపాలని న్యాయాధికారి తన తీర్పులో పేర్కొనడం విశేషం. ఈ తీర్పుపై ఢిల్లీ హైకోర్టులో సీబీఐ అప్పీలు దాఖలు చేసింది. హైకోర్టు తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాలి. అయితే ఇలాంటి సంచలనతీర్పులు అప్పుడప్పుడూ రావడం మన దేశంలో న్యాయ వ్యవస్థ ఇంకా పటిష్ఠంగానే ఉందన్న అభిప్రాయం కలిగిస్తూ ఉంటుంది. తీర్పులో భాగంగా న్యాయాధికారి జితేంద్రసింగ్ చేసిన వ్యాఖ్యలు ప్రతిపక్షాలు గత కొంత కాలంగా చేస్తున్న ఆరోపణలకు బలం చేకూరుస్తున్నాయి. సీబీఐ ప్రత్యేక కోర్టు తీర్పును బట్టి దేశంలోని అత్యంత ప్రతిష్ఠాత్మక దర్యాప్తు సంస్థ సీబీఐ విశ్వసనీయత మసకబారుతోంది. రాజకీయ ప్రత్యర్థులను లొంగదీసుకోవడానికి లేదా అణచివేయడానికి సీబీఐ లేదా ఈడీ వంటి దర్యాప్తు సంస్థలను పాలకులు దుర్వినియోగం చేస్తున్నారన్న అభిప్రాయం దేశ ప్రజల్లో కొంత కాలంగా ఉంది. ఈ తీర్పుతో సదరు అభిప్రాయానికి బలం చేకూరుతోంది. లిక్కర్ కేసు కారణంగా ఢిల్లీలో తాము అధికారం కోల్పోయామని, దమ్ముంటే మళ్లీ ఎన్నికలు జరపాలని తీర్పు అనంతరం కేజ్రీవాల్ సవాలు చేశారు. అటువంటి సవాలు చేసే హక్కు ఆయనకు ఉంది. ఎందుకంటే ఆమ్ ఆద్మీ పార్టీ అధినేతగా ఆయన ఈ కేసు కారణంగా ఎన్నో కోల్పోయారు. ఆకాశం కూలినా సరే న్యాయం జరగాలి అని న్యాయాధికారి జితేంద్రసింగ్ తన తీర్పులో భాగంగా వ్యాఖ్యానించారు. ప్రజలు కూడా అదే కోరుకుంటున్నారు. న్యాయ వ్యవస్థకు కూడా అవినీతి చెద పట్టిందన్న అభిప్రాయం బలపడుతున్న వేళ ఇటువంటి తీర్పులు దేశ ప్రజల్లో నైరాశ్యాన్ని తొలగిస్తాయి. న్యాయ వ్యవస్థలో అవినీతి గురించి కేంద్ర ప్రభుత్వ ఎన్‌సీఈఆర్‌టీ సంస్థ ఎనిమిదవ తరగతి సిలబస్‌లో ఏకంగా ఒక పాఠ్యాంశాన్ని చేర్చడం, దానిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేయడం, దరిమిలా సదరు పాఠ్యాంశాన్ని తొలగించడం ప్రస్తుత పరిస్థితులకు అద్దం పడుతోంది. ఏ ఉద్దేశంతో అటువంటి పాఠ్యాంశాన్ని రూపొందించారో తెలియదు. ఈ దేశంలో న్యాయ వ్యవస్థ మాత్రమే అవినీతిమయం అవుతున్నదా? మిగతా వ్యవస్థలు పవిత్రంగా ఉన్నాయా? రాజకీయ వ్యవస్థ మాటేమిటి? దర్యాప్తు సంస్థల్లో పనిచేస్తున్న అధికారుల అవినీతి కొత్త పుంతలు తొక్కుతోందని వార్తలు వస్తున్నాయి కదా? ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థలు నమోదు చేస్తున్న కేసులు, వాటిపై వెలువడుతున్న తీర్పుల విశ్వసనీయతపై నీలి మేఘాలు కమ్ముకుంటున్నాయి. మొత్తంగా చూస్తే అవినీతి మన ప్రజా జీవితంలో భాగంగా మారిపోయింది. ప్రజలు కూడా అవినీతిని సీరియస్‌గా తీసుకోవడం లేదు. దీంతో నిజంగా అవినీతికి పాల్పడినవారు కూడా ఎదురుదాడికి దిగుతున్నారు. ఈ పరిస్థితులలో శుక్రవారం నాడు ఢిల్లీ లిక్కర్ కేసులో న్యాయాధికారి జితేంద్రసింగ్ వెలువరించిన తీర్పు కొత్త ఆశలు చిగురించేలా చేస్తోంది. అయితే రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న కేజ్రీవాల్‌ను తాడూ బొంగరం లేని కేసులో అరెస్టు చేసి దాదాపు ఆరు నెలల పాటు జైల్లో ఎలా ఉంచగలిగారు? ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అంతకాలం జైల్లో నిర్బంధించడం ఏమిటి? అన్న ప్రశ్నలు ఉత్పన్నం అవుతున్నాయి. దర్యాప్తు సంస్థలు ఎవరిపైన అయినా కేసులు కట్టగానే న్యాయస్థానాలు వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించడం పరిపాటే. తొలుత పద్నాలుగు రోజుల పాటు రిమాండ్ విధిస్తారు. ఆ తర్వాత దాన్ని పొడిగిస్తుంటారు. ఈ కారణంగా నేరం చేయకపోయినా సిసోడియా దాదాపు ఏడాదిన్నర పాటు, కేజ్రీవాల్ 156 రోజుల పాటు, కవిత 165 రోజులు జైలు జీవితం గడపాల్సి వచ్చింది. జ్యుడీషియల్ రిమాండ్ పొడిగింపు సమయంలో కేసులో ప్రాథమిక సాక్ష్యాధారాలు ఉన్నాయా? లేవా? అని పరిశీలించాల్సిన బాధ్యత న్యాయాధికారులు, న్యాయమూర్తులపై ఉండదా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. దర్యాప్తు సంస్థలు చార్జిషీటు రూపొందించి దానిపై ట్రయల్ జరిగి తీర్పు వచ్చే వరకు నిందితుల పరిస్థితి ఏమిటి? నేరం జరగలేదని తీర్పు వచ్చే పక్షంలో నిందితులు కోల్పోయేదానికి ఎవరు బాధ్యత వహిస్తారు? ముఖ్యమంత్రి నుంచి ప్రధానమంత్రి వరకు ప్రజాప్రతినిధులు ఎవరైనా నెల రోజులు దాటి జైలులో ఉంటే వారు తమ పదవులు కోల్పోయే విధంగా కొత్త చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు తలపోస్తోంది. ఢిల్లీ లిక్కర్ కేసు నేపథ్యంలో ఈ ప్రతిపాదిత చట్టం సమర్థనీయమా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. రాజకీయ ప్రత్యర్థులపై తప్పుడు కేసులు పెట్టి నెల రోజులకు మించి వారిని జైలుకే పరిమితం చేయడం ఈ రోజుల్లో పెద్ద విషయం కాదు. ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్కిల్ కేసులో యాభై రోజులకు పైగా జైల్లో ఉండాల్సి రాగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓటుకు నోటు కేసులో రెండు నెలలకు పైగా జైల్లో ఉండి వచ్చారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవినీతి కేసులలో పదహారు నెలల పాటు జైలు జీవితం గడిపారు. జార్ఖండ్ ముఖ్యమంత్రి సోరెన్ కూడా జైలుకు వెళ్లారు. ఈ నేపథ్యంలో గిట్టని వారిని పదవి నుంచి తొలగించడానికి వారికి ఎంతటి ప్రజాదరణ ఉన్నప్పటికీ ప్రతిపాదిత చట్టం మార్గం సుగమం చేయదా? లిక్కర్ కేసులో నిర్దోషిగా కోర్టు ప్రకటించిన కేజ్రీవాల్ సంధించిన ప్రశ్నలు ఉండనే ఉన్నాయి. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులలో ఎవరినైనా నెల రోజుల పాటు జైల్లో పెట్టడం పెద్ద కష్టం కాదు అని న్యాయవాద వర్గాలు కూడా అభిప్రాయపడుతున్నాయి. లిక్కర్ కేసు కారణంగా అరవింద్ కేజ్రీవాల్, సిసోడియా వంటి వారు విలువైన రాజకీయ జీవితాన్ని కోల్పోయారు. అవినీతిపరులుగా వారిపై ముద్ర పడింది. అందుకే నిబ్బరంగా కనిపించే కేజ్రీవాల్ శుక్రవారంనాడు విలేకరుల సమావేశంలో విలపించారు. అంటే ఆయన అనుభవించిన మానసిక క్షోభ ఏ స్థాయిలో ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. మీడియా కూడా గతంలో లాగా లేదు. ఇన్వెస్టిగేటివ్ జర్నలిజానికి ఒకప్పుడు పెద్దపీట వేసేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. మీడియా సంస్థల నిర్వహణ అత్యంత వ్యయ ప్రయాసలతో కూడుకున్నది. మీడియా రంగంలో చోటుచేసుకుంటున్న పరిణామాల వల్ల నిర్వహణ వ్యయం నానాటికీ పెరిగిపోతున్నది. ఫలితంగా అధికార వ్యవస్థలను ఎదిరించి నిలబడలేని స్థితికి మీడియా సంస్థలు చేరుకున్నాయి. జాతీయ మీడియా మొత్తం పాలకులకు దాసోహం అయిపోయిందని రాహుల్‌గాంధీ వంటివారు ఆరోపించడాన్ని అర్థం చేసుకోవచ్చు. ఒకప్పుడు ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం ద్వారా మీడియా పాఠకుల, వీక్షకుల ఆదరణ కోసం పాటుపడేది. అప్పట్లో ప్రభుత్వాలు స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకొనేవి. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. పాలకులు తమ తప్పిదాలను కప్పిపుచ్చడానికి ఎదురుదాడిని ఎంచుకుంటున్నారు. ప్రభుత్వంలో చోటుచేసుకుంటున్న అవినీతి, అక్రమాలను బయటపెడితే సదరు మీడియా సంస్థకు దురుద్దేశాలు అంటగడుతున్నారు. ఆయా మీడియా సంస్థల యజమానులకు కులం, ప్రాంతం అంటగడుతున్నారు. తెలుగునాట ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉంది. పరిస్థితులు వికృతంగా మారడంతో అనేక మీడియా సంస్థలు ఇన్వెస్టిగేటివ్ జర్నలిజానికి స్వస్తి చెప్పాయి. జర్నలిస్టులు కూడా ఆ దిశగా చొరవ తీసుకోవడం లేదు. ఢిల్లీ లిక్కర్ కేసును కూడా ఈ నేపథ్యంలోనే చూడాలి. కేజ్రీవాల్ తదితరులను అరెస్టు చేసి జైల్లో పెట్టినప్పుడు జాతీయ మీడియా కేసు మెరిట్స్‌పై పరిశీలన చేయలేదు. కేవలం సంఘటనలను మాత్రమే రిపోర్ట్ చేసింది. అదే సమయంలో దర్యాప్తు సంస్థల నివేదికలను ఆసరా చేసుకొని కేజ్రీవాల్ ప్రభృతులను అవినీతిపరులుగా భావించి ఎలక్ట్రానిక్ మీడియా చర్చలు నిర్వహించింది. శుక్రవారంనాడు కేజ్రీవాల్ విలపించడానికి ఇదే కారణమైంది. టీవీ చర్చలలో తనను అవినీతిపరుడుగా చిత్రీకరించడాన్ని తట్టుకోలేకపోయానని ఆయన అన్నారు. ఈ లిక్కర్ కేసు కోర్టు విచారణలో నిలవదని పలువురు ఇదివరకే అభిప్రాయపడ్డారు. రాజకీయ ప్రేరేపితమైన ఇలాంటి కేసులు వీగిపోతాయని న్యాయ నిపుణులు అప్పుడే చెప్పారు. అయితే జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోయింది. కానీ, ఇక్కడ మనం గమనించాల్సిన అంశం ఒకటుంది. ఈ లిక్కర్ కేసులో న్యాయస్థానం తీర్పు త్వరగానే వచ్చింది. జగన్మోహన్‌రెడ్డి వంటి వారిపై నమోదైన అవినీతి కేసులలో పుష్కర కాలం గడచినా విచారణ కూడా ప్రారంభం కావడం లేదు. కనీసం లిక్కర్ కేసులోనైనా తీర్పు వచ్చింది. కేజ్రీవాల్ ప్రభృతులు నిర్దోషులని స్పష్టమైంది. తెలంగాణలో పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన కేసులో మూడు వారాల్లోగా విచారణ పూర్తి చేయాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని శాసనసభ స్పీకర్‌కు సుప్రీంకోర్టు గడువు విధించింది. మంచిదే.. ఇలాంటి గడువు ఉండాల్సిందే!

### తెలంగాణ సర్కార్ సీరియస్

## ఇకపై వారిని ఉపేక్షించేది లేదంటూ



ఇటీవల సోషల్ మీడియాలో ప్రత్యక్షమవుతున్న వార్తలకు చెక్ పెట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. అభ్యంతరమైన భాషతో కొందరు నేతలను టార్గెట్ చేసి వ్యక్తిగత విమర్శలు చేస్తున్న వీడియోలు ప్రత్యక్షమవుతున్నాయి. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ కాంగ్రెస్ నేతలను టార్గెట్‌గా చేసుకొని పెడుతున్న వీడియోలను వైరల్ చేస్తుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వీటిని సీరియస్‌గా తీసుకుంది. అదే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం చేస్తున్న యూట్యూబ్ ఛానెల్స్‌పై కఠినంగా వ్యవహరించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.వాస్తవ పరిస్థితులకు భిన్నంగా అసత్య ప్రచారాలు చేస్తూ పలు అంశాలకు కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేసి కొన్ని యూట్యూబ్ ఛానల్ అదేపనిగా వీడియోలు తీస్తున్నారు. వీటితోపాటు తమకు అనుకూలమైన ప్రాంతాలకు వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తప్పించడమే ధ్యేయంగా పెట్టుకొని, నోటికి వచ్చినట్లు కాంగ్రెస్ నాయకులను తిట్టిస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో అలాంటి యూట్యూబ్ ఛానల్స్‌పై మరింత కఠినంగా వ్యవహరించేందుకు కాంగ్రెస్ సర్కార్ రెడీ అయ్యింది. అలాంటి వీడియోలు పోస్ట్ చేస్తున్న వారిపై సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది.గత కొద్ది రోజులుగా హైడ్రా పై తీవ్రస్థాయిలో ఫేక్ వీడియోలు సర్క్యులేట్ అవుతున్నాయి. ఎక్కడ కూల్చివేతలు జరిగినా వాటిని హైడ్రాకు అంటగట్టిస్తున్నారు. కొన్నిచోట్ల హైడ్రాకు ఎలాంటి సంబంధం లేనప్పటికీ అక్కడ కూలుస్తున్న రెవెన్యూ అధికారులను వదిలేసి వాటికి హైడ్రాకు ముడి పెడుతున్నారు. ఫలితంగా ఆక్రమణల తొలగింపు, మూసి ప్రక్షాళన కార్యక్రమాలపై హైడ్రా పై తీవ్రస్థాయిలో విమర్శలు వస్తున్నాయి. కొన్ని యూట్యూబ్ ఛానళ్లు మరింత దిగజారి బాధితులు మాట్లాడిన దుర్భాషను ఎలాంటి ఎడిటింగ్ లేకుండా యూట్యూబ్ లలో అప్లోడ్ చేస్తూ వైరల్ చేసి ట్రెండింగ్ లో ఉండేలా చూస్తున్నారు.

## కలబందతో మెరిసే అందం మీ సొంతం ఎలా వాడాలంటే



అలోవెరాలో విటమిన్లు , ఫోలిక్ యాసిడ్, కోలిన్, %బీ1, బీ2, బీ3, బీ6, బీ%12 విటమిన్లు, కాల్షియం, మెగ్నీషియం, జింక్, క్రోమియం, సెలీనియం, సోడియం, ఐరన్, పొటాషియం వంటి దాదాపు 20 రకాల ఖనిజాలు ఉంటాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. అందుకే ఆయుర్వేదంలో కలబందకు ప్రత్యేక స్థానం ఉంది. ఎన్నో వ్యాధుల నివారణకు దీనిని ఔషధంగా వినియోగిస్తారు. కాబట్టి అలోవెరా జెల్ ప్రయోజనాలు, దానిని ఎలా ఉపయోగించాలో ఇక్కడ తెలుసుకుందాం..


**అలోవెరా జెల్‌ని ముఖానికి అప్లై చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..**

అలోవెరా జెల్ ముఖంపై ఫైన్ లైన్స్ సమస్య నుంచి బయటపడటానికి సులభమైన పరిష్కారం. దీన్ని చేతులు, ముఖానికి అప్లై చేయడం వల్ల చర్మంలో కొల్లాజెన్ స్థాయిలు పెరిగి చర్మం మెరుస్తుంది. దీన్ని రోజూ ముఖానికి రాసుకోవడం వల్ల చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది.

**సూర్య కిరణాల నుంచి రక్షణ**

అలోవెరా శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. అలోవెరా జెల్‌ను ముఖానికి అప్లై చేయడం వల్ల దద్దుర్లు, ముఖం వాపు నుండి ఉపశమనం పొందవచ్చు. దీన్ని ముఖానికి అప్లై చేయడం వల్ల సూర్యకిరణాలు చర్మంపై ప్రభావం చూపవు. బయట ఎక్కువ పని చేసే వారు ఇంటికి వచ్చిన తర్వాత అలోవెరా జెల్‌ని ముఖానికి రాసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

## వరద నీటిలో పెరుగుతున్న ప్రాణాంతక బ్యాక్టీరియా కాళ్లు పోగొట్టుకుంటున్న ప్రజలు తస్మాత్ జాగ్రత్త



ఈ ఏడాది వర్షాకాలంలో ఋతుపవనాల ప్రభావంతో దేశంలో మారుమూల ప్రాంతాల్లో కూడా భారీ వర్షాలు కురిశాయి. దీంతో పలుచోట్ల నీటి ఎద్దడి అన్న మాటే మరుగున పడిపోయింది. అదే సమయంలో మురుగునీరు పేరుకుంది. దీంతో పరిసరాల్లో అపరిశుభ్రత మరింత పెరిగింది. అదే సమయంలో భారీ వర్షాల కారణంగా కురిసే నీరు పారుదలకు సరిపడా డ్రైనేజీ వ్యవస్థ లేదు. దీంతో ఇళ్ల ఆవరణ లోని నీరు బయటకు వెళ్ళడం కొంచెం కష్టంగా మారింది. దీంతో మురికి నీటిలోనే బతకాల్సిన పరిస్థితి నెలకొంది. దేశంలోని చాలా గ్రామాల పరిస్థితి ఇలాగే ఉంది. అయితే ఇటీవలి వార్తల ప్రకారం.. ఇలా నిల్వ ఉన్న నీరు చాలా ప్రమాదకరమైనదిగా రుజువు చేయబడింది. ఈ నిల్వ నీరు కారణంగా ప్రజలు తమ ప్రాణాలను కూడా కోల్పోతున్నారు.ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు నగరంలోని నెహ్రూనగర్‌లో 81 ఏళ్ల వృద్ధుడు నివసించేవాడు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వృద్ధుడి ఇంట్లోకి నీరు చేరింది. నీటి చాలా ఎక్కువగా ఉంది, మురుగు కాలువ నీరు కూడా ఇంటి ఆవరణలోకి ప్రవేశించింది. ఎప్పటిలాగే ఆ వృద్ధుడు ఈ నీటిలో నివసించవలసి వచ్చింది. ఇలా ప్రతి సంవత్సరం జరిగేదే కనుక పెద్దగా పట్టించుకోకుండా ఆ వృద్ధుడు ఆ ఇంట్లోనే ఉన్నాడు. ఎందుకంటే చుట్టుపక్కల చాలా ఇళ్ల పరిస్థితి సాధారణంగా ఇలాగే ఉంటుంది. ఇలాంటి పరిసరాల్లోనే జీవించవలసి ఉంటుంది కనుక.


### గుండె జబ్బుల బారిన పడొద్దంటే

## మీ వంటలో ఈ మార్పు తప్పక చేయండి



ఈ మధ్య కాలంలో గుండె జబ్బుల మరణాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. వీటిలో చాలా మరణాలకు రక్తంలో కొవ్వు పేరుకుపోవడమే ప్రధాన కారణం అవుతోంది. మరి రక్తంలో కొవ్వు పేరుకోకూడదు అంటే మన ఆహారపు అలవాట్లలో చాలా మార్పులు చేసుకోవాలి. ముఖ్యంగా మనం వాడే వంట నూనె విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. మన ఆరోగ్యం కచ్చితంగా మనం ఇంట్లో ఏ వంట నూనె ఉపయోగిస్తున్నాం అనే దానిపై ఆధారపడి ఉంటుంది.అదేవిధంగా నూనె రకం ఏదైనా సరే దాన్ని ఎక్కువగా వినియోగించడం కూడా మన గుండె ఆరోగ్యానికి కీడు చేస్తుంది. నూనె ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం వల్ల సిరల్లో చెడు కొలెస్ట్రాల్ పరిమాణం పెరుగుతుంది. దీనివల్ల ముందుగా అధిక రక్తపోటు వచ్చి ఆ తర్వాత గుండెపోటు, గుండె వైఫల్యం, కరోనరీ ఆర్టరీ డిసీజ్, ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్లకు దారి తీస్తుంది. కాబట్టి మనం వంట నూనె రకంపైన మాత్రమేగాకుండా వంటల్లో వినియోగించే నూనె మోతాదు విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి.రక్త నాళాల్లో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి కొన్ని మేలైన వంట నూనెలను మాత్రమే వినియోగించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నూనె విషయంలో వంటలో మార్పు చేయకపోతే అనారోగ్యాన్ని కొని తెచ్చుకున్నట్లే అవుతుందని హెచ్చరిస్తున్నారు. కొన్ని నూనెలు చెడు కొలెస్ట్రాల్‌కు చెక్ పెడతాయని, వాటిని తీసుకోవడంవల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సూచిస్తున్నారు. వేరుశెనగ నూనెతో కొలెస్ట్రాల్ పెరుగుతుందని అంటారు. కానీ ఇది అపోహ అని నిపుణులు అంటున్నారు.వేరుశనగ నూనెను ఉపయోగించడం ఆరోగ్యానికి మంచిది. వేరుశనగ నూనెలో విటమిన్ ఇ, ఫైటోస్టెరాల్ అధిక మొత్తంలో ఉంటాయి. అయితే అధిక రక్తపోటు, మధుమేహం లాంటి దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవాళ్లు నెలల తరబడి ఒకే నూనెను కాకుండా.. రెండు నెలలకు ఒకసారి నూనె రకాన్ని మారిస్తే బాగుంటుంది. అదేవిధంగా అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. కాబట్టి అవిసె నూనెను వంటల్లో వాడితే శరీరంలో కొలెస్ట్రాల్‌తోపాటు మంట తగ్గుతుంది. అయితే అవిసె నూనెను అధిక ఉష్ణోగ్రత వద్ద మరిగించినా, ఫ్రిజ్‌లో పెట్టి కూల్ చేసినా దాని సహజ లక్షణాన్ని కోల్పోతుంది. కాబట్టి అలాంటి పొరపాటు చేయకూడదు.ఆలివ్ నూనె కూడా ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే మన దేశంలో ఆలివ్ నూనె ఉత్పత్తి తక్కువగా ఉంటుంది. దానిని మధ్యప్రాచ్యం, మధ్యధరా దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సి ఉంటుంది. కాబట్టి భారత్‌లో ఆలివ్ నూనె ధర చాలా ఎక్కువగా ఉంటుంది. కానీ ఆర్థిక స్తోమతను బట్టి అరుదుగానైనా ఆలివ్ నూనెను వంటలో భాగం చేసుకోవడం ముఖ్యం. దీనిలో విటమిన్ ఎ, విటమిన్ డి, విటమిన్ ఇ, విటమిన్ కె ఉంటాయి. అంతేగాక ఇది యాంటీ ఇన్ఫ్లమేటరీ కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సాయపడుతుంది.

# తగ్గేదేలే బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య లీగల్ వార్ నోటీసులు ఇచ్చుకుంటున్న నేతలు




తెలంగాణ పాలిటిక్స్‌లో కొత్త ట్రెండ్.. ఎప్పుడూ చూడని ట్రెండే.. అదేంటంటే.. ఏకవచన సంబోధనలు, వ్యక్తిగత ఆరోపణలకుదాకా వెళ్లే తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు కొత్త ఒరవడి కనిపిస్తోంది. మాటకు మాటతో సరిపోవడం లేదు. కౌంటర్‌కి రివర్స్ కౌంటర్ ఇస్తే చాలడం లేదు. ఎన్ని చెప్పుకున్నా ఎంత తిట్టుకున్నా సంతృప్తి చెందడం లేదు. అంతకుమించి అన్నట్లు.. లీగల్ నోటీసులతో ప్రత్యర్థులు, ఆరోపణలు చేసినవాళ్లను కోర్టుకీడ్చాలనుకుంటున్నారు నేతలు. కొన్నివారాల వ్యవధిలోనే ఇద్దరి లీగల్ నోటీసులతో స్టేట్ పాలిటిక్స్‌లో ఇప్పుడు దీనిపైనే చర్చ.కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్‌కి లీగల్ నోటీసు ఇచ్చారు బీఆర్ఎస్‌కి చెందిన మాజీ మంత్రి హరీష్‌రావు. అవాస్తవ ఆరోపణలతో తన పరువుకు భంగం కలిగించారని న్యాయపోరాటానికి సిద్ధమయ్యారు హరీష్‌రావు. ఎప్పట్నించో రాజకీయాల్లో ఉన్న హరీష్‌రావుకు ఆరోపణలు, సవాళ్లు కొత్తకాకపోయినా.. ఈసారి కౌంటర్‌తో సరిపెట్టకుండా కాంగ్రెస్ ఎంపీకి లీగల్ నోటీస్ కూడా పంపారు. హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతలతో పాటు మూసీ ప్రక్షాళన.. రాజకీయాలను షేక్ చేస్తోంది. ప్రభుత్వంపై విమర్శలతో విరుచుకుపడుతున్నాయి విపక్షపార్టీలు. బీఆర్ఎస్ నుంచి హరీష్‌రావు, కేటీఆర్‌తో పాటు ముఖ్యనేతలు బాధితులకు అండగా నిలుస్తున్నారు. ఇదే సమయంలో హరీష్‌రావుపై కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ సంచలన ఆరోపణలు చేశారు.హిమాయత్ సాగర్ పరిధిలో ఉన్న ఆనంద్ కన్వెన్షన్‌లో హరీష్‌కి వాటాలున్నాయని ఆరోపించారు ఎంపీ అనిల్ కుమార్. మూసీ పర్యటన పేరుతో రాజకీయ డ్రామాలు ఎందుకో తెలుసా.. హిమాయత్‌సాగర్ ఎఫ్టీఎల్ పరిధిలో కట్టిన కన్వెన్షన్‌లో హరీష్ రావుకు వాటాలున్నాయని సంచలన ట్వీట్ చేశారు అనిల్. కన్వెన్షన్‌ని కాపాడుకునేందుకే హరీష్ డ్రామాలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ ఆరోపించారు. ఆస్తులను కాపాడుకునేందుకు సామాన్య ప్రజలను అడ్డుపెట్టుకుంటున్న అగ్గిపెట్టె హరీష్.. ఖబర్దార్ అంటూ ఘాటుగా ట్వీట్ చేశారు అనిల్ కుమార్ యాదవ్. అనిల్ కుమార్ యాదవ్ ట్వీట్‌కి అదేస్థాయిలో కౌంటర్ ఇచ్చారు హరీష్‌రావు కూడా.ప్రజా సమస్యలపై పోరాడుతున్న తనపై బురదజల్లే వికృత రాజకీయాలకి కాంగ్రెస్ తెరలేపిందని హరీష్‌రావు రియాక్టయ్యారు. ప్రభుత్వంపై వస్తున్న వ్యతిరేకతను డైవర్ట్ చేయడానికి గోబెల్స్ ప్రచారాల్ని ఆశ్రయిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. రేపు గోల్కొండ కోట, చార్మినార్‌లో కూడా వాటాలు ఉన్నాయంటారేమో.. అబద్ధపు ప్రచారాలు చేస్తున్నందుకు లీగల్ నోటీస్ పంపుతున్నానని స్పందించారు. బహిరంగ క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావాకి రెడీగా ఉండాలని అనిల్ కుమార్ యాదవ్‌ని హెచ్చరించారు. దానిపై కూడా కాంగ్రెస్ ఎంపీ తనదైన శైలిలో మరో ట్వీట్ చేశారు. ఆరోపణలపై వివరణ మాత్రం ఇవ్వలేదంటూ.. నిప్పు లేనిదే పొగ రాదనుకోవాలా అంటూ మరో ట్వీట్ వదిలారు అనిల్‌కుమార్ యాదవ్.ఈ ఎపిసోడ్‌కి కొన్నాళ్లముందే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కి లీగల్ నోటీస్ పంపారు సృజన్‌రెడ్డి. ఆయన మరెవరో కాదు సీఎం రేవంత్‌రెడ్డికి బావమరిది వరస. అమృత్ పథకం టెండర్ల విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేశారంటూ కేటీఆర్‌తో పాటు బీఆర్ఎస్ పార్టీకి లీగల్ నోటీసులిచ్చారు సృజన్‌రెడ్డి. తనపై చేసిన తప్పుడు వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పట్టణాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూపొందించిన అమృత్ పథకంలో సీఎం కుటుంబసభ్యులు అవినీతికి పాల్పడ్డారని కేటీఆర్ చేసిన ఆరోపణలు దీనికి కారణమయ్యాయి. సీఎం రేవంత్ రెడ్డి తన అధికారాన్ని ఉపయోగించి బావమరిది సృజన్ రెడ్డికి పనులు అప్పగించారని తీవ్ర ఆరోపణలు చేశారు కేటీఆర్.సీఎం కుటుంబాన్ని కేటీఆర్ టార్గెట్ చేసుకోవడటంతో కాంగ్రెస్ కీలకనేతలంతా స్పందించారు. మంత్రి పొంగులేటి ఆధారాలు చూపాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి కూడా తన అల్లుడు సృజన్‌రెడ్డికి నిబంధనల ప్రకారమే టెండర్ దక్కిందని వివరణ ఇచ్చారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో సీఎం సెంట్రిక్‌గా బీఆర్ఎస్ ఆరోపణలు చేయటంతో.. కేటీఆర్‌కి లీగల్ నోటీసులు ఇచ్చారు సృజన్‌రెడ్డి. ఈ లీగల్ నోటీసులకు అటు కేటీఆర్, ఇటు అనిల్‌కుమార్‌యాదవ్ ఇద్దరూ ఇప్పటికైతే ఎలాంటి సారీ చెప్పలేదు. చెప్పే మూడ్‌లో కూడా లేరు. కోర్టుదాకా వస్తే ఎవరి రియాక్షన్ ఎలా ఉంటుందన్నదే తెలంగాణ పాలిటిక్స్‌లో ఇప్పుడు హాట్‌టాపిక్.

# ఫ్యాటీ లివర్ సమస్యకు అద్భుతమైన ఛూమంత్రం ఈ మూలికలు తీసుకుంటే ప్రమాదకర వ్యాధి సైతం పరార్



శరీరంలో అదనపు కేలరీలు చేరడం వల్ల, కాలేయంలో కొవ్వు పేరుకుపోవడం ప్రారంభమవుతుంది.. వైద్య భాషలో దీనిని హెపాటిక్ స్టీటోసిస్ అంటే ఫ్యాటీ లివర్ డిసీజ్ అంటారు. నేటి కాలంలో చెడు జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా ఈ వ్యాధి చాలా సాధారణమైనదిగా మారుతోంది. మధుమేహం, స్థూలకాయంతో బాధపడేవారికి ఈ ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ చికిత్స వ్యాధి దశపై ఆధారపడి ఉంటుంది.ఫ్యాటీ లివర్.. మూడు దశలను కలిగి ఉంటుంది %-% గ్రేడ్ 1- హెపాటిక్ స్టీటోసిస్, గ్రేడ్ 2- నాన్-ఆల్కహాలిక్ స్టీటోహెపటైటిస్, గ్రేడ్ 3- సిర్రోసిస్%‌ా% గ్రేడ్ 1 అనేది కాలేయంలో కొవ్వు చేరడం ప్రారంభ దశ. ఇందులో 5-33 శాతం కొవ్వు కాలేయంలో పేరుకుపోతుంది. ఇందులో ఎలాంటి ప్రత్యేక లక్షణాలు కనిపించవు. ఈ దశ చాలా తీవ్రమైనది కానప్పటికీ, మీరు కాలేయంపై శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉన్న సంకేతం. ఇంటి నివారణల ద్వారా కూడా దీనిని పూర్తిగా తిప్పికొట్టవచ్చు.అయితే.. ఫ్యాటీ లివర్ సమస్యకు కొన్ని ఆయుర్వేద చిట్కాలతో చెక్ పెట్టవచ్చు.. ముఖ్యంగా జీవనశైలిలో మార్పులతోపాటు.. కొన్ని ఇంటి నివారణ చిట్కాలను పాటిస్తే.. కొవ్వు కాలేయ వ్యాధిని నివారించవచ్చు.. ఆయుర్వేదం ప్రకారం.. మీకు గ్రేడ్ 1 ఫ్యాటీ లివర్ ఉంటే, ఈ మూలికలు దాని పెరుగుదలను ఆపడంలో, పూర్తిగా నయం చేయడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**వీటితో ఫ్యాటీలివర్ కు చెక్ పెట్టండి..**

**తిప్పతీగ:** తిప్పతీగలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి.. వీటి కారణంగా, ఇది కాలేయానికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కాలేయ పనితీరును ప్రభావితం చేసే వ్యాధులకు తిప్పతీగ ఆకులు ఇమ్యునోమోడ్యులేటర్‌గా పనిచేస్తాయి.. రోజూ అర టీస్పూన్ తిప్పతీగ పౌడర్‌ని గోరువెచ్చని నీటితో కలిపి తాగడం వల్ల ప్రయోజనకరంగా ఉంటుంది.


**వెల్లుల్లి:** భారతీయ వంటగదిలో ఉపయోగించే ఈ మసాలా నిజానికి ఆయుర్వేదంలో ఉపయోగించే మూలిక. ఇందులో అల్లిసిన్, సెలీనియం ఉన్నాయి. ఇవి కాలేయాన్ని శుభ్రపరచడానికి ఎంజైమ్‌లను సక్రియం చేయడంలో సహాయపడతాయి. అటువంటి పరిస్థితిలో, ఉదయాన్నే ఖాళీ కడుపుతో ఒకటి లేదా రెండు వెల్లుల్లి రెబ్బలు తినడం వల్ల కొవ్వు కాలేయంలో సహాయకరంగా ఉంటుంది.

**త్రిఫల:** కొవ్వు కాలేయ వ్యాధిలో త్రిఫల వినియోగం చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది. అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్.. కాలేయాన్ని శుభ్రపరిచే.. నిర్విషీకరణ చేసే సామర్థ్యం ఉసిరి, కరక్కాయ, తానికాయల మిశ్రమానికి ఉంది.. అటువంటి పరిస్థితిలో కొవ్వు కాలేయాన్ని నివారించేందుకు మీరు రోజూ అర టీస్పూన్ త్రిఫల పొడిని గోరువెచ్చని నీటితో తీసుకోవచ్చు..

**పసుపు:** పసుపును క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కాలేయం నుండి కొవ్వును తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. ఇది శోథ నిరోధక, యాంటీఆక్సిడెంట్ లక్షణాలను కలిగి ఉంది. ఇది వ్యాధుల నుంచి కాలేయాన్ని రక్షిస్తుంది. మీరు గోరువెచ్చని నీటితో ఖాళీ కడుపుతో త్రాగవచ్చు.

**(నోట్:** ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.)

# గాంధీజీ ఆరోగ్యం వెనుక సీక్రెట్ ఇదే ఈ డైట్ ప్లాన్ మీరు ట్రై చేస్తారా



మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకునేవారు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు. ఆయన అడుగుజాడల్లో నడిచేవారు మనదేశంలో అడుగడుగునా కనిపిస్తారు. అయితే, గాంధీజీ పాటించిన ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, అనుసరించిన జీవనశైలిని అతి తక్కువమంది మాత్రమే ఫాలో అవుతుంటారు. అనారోగ్యకరమైన ఆహారం, అపసవ్య జీవనశైలితో.. నేటితరం నడి వయసులోనే వార్ధక్యాన్ని సమీపిస్తున్నది. అలాంటివాళ్లంతా.. ఏడుపదుల వయసులోనూ చలాకీగా కనిపించిన గాంధీజీ నుంచి ఎంతో నేర్చుకోవాలి. 'ఆరోగ్యమే మహాభాగ్యం' అని నమ్మే మహాత్ముడి సిద్ధాంతాలను ఒంట బట్టించుకోవాలి.మహాత్మాగాంధీ పూర్తి శాకాహారి. మితాహారి కూడా! ఆహారం విషయంలో ఆయన కచ్చితంగా ఉండేవారు. తన రోజూవారీ ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకొనేవారు. దంపుడు బియ్యంతో చేసిన అన్నం మాత్రమే తీసుకొనేవారు. వీటిలో అధికంగా ప్రొటీన్లు, విటమిన్లు ఉంటాయి. శరీరానికి ఎంతో ఉపయోగపడతాయి. పచ్చి కూరగాయలను తినడానికి ఇష్టపడే వారు. అవికూడా సేంద్రియ పద్ధతుల్లో పండించినవే! వండటం వల్ల కూరగాయల్లోని పోషకాలు పోతాయనీ, పచ్చిగా తింటేనే వాటిలోని ప్రొటీన్లు, విటమిన్లు పూర్తిస్థాయిలో మన శరీరానికి అందుతాయని చెప్పేవారాయన. తృణధాన్యాలతో చేసిన రొట్టెలను రోజూ తప్పకుండా తినేవారు. ముఖ్యంగా సాయంత్రాల్లో కూరగాయల సలాడ్ తీసుకొనేవారు. హెర్బల్ టీ తయారీలో బెల్లం మాత్రమే వాడేవారు. చక్కెరను పక్కన పెట్టేవారు. ఆయన శాకాహారి కాబట్టి, శరీరానికి కావాల్సిన మాంసకృత్తులను పొందడానికి డ్రైఫ్రూట్స్‌ను ఆశ్రయించేవారు.

**సవ్యమైన జీవనశైలితోనే..**

గాంధీజీ ప్రతిరోజు సుమారుగా 15 కిలోమీటర్లకు పైగా నడిచేవారు. నడకను మించిన వ్యాయామం లేదనేవారు. ఇక ప్రాణాయామం.. ఆయన దినచర్యలో భాగం. సాయంత్రం వేళల్లోనూ తక్కువస్థాయి వ్యాయామాలు చేసేవారు. ధూమపానం, మద్యపానంలాంటి అనారోగ్యకరమైన అలవాట్లకు ఆయన పూర్తి వ్యతిరేకం. ఈ రెండిటినీ నిర్మూలించడానికి ఎంతో కృషి చేశారు. శారీరక, మానసిక ఆరోగ్యంపై ఇవి అధిక చెడు ప్రభావాన్ని చూపుతాయని ఎప్పుడూ చెబుతుండేవారు. పర్యావరణ పరిశుభ్రతకూ ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారు గాంధీజీ. పర్యావరణం బాగుంటేనే మనిషి ఆరోగ్యం బాగుంటుందని నమ్మేవారు. వ్యక్తిగత శుభ్రతనూ కచ్చితంగా పాటించేవారు.

**రోజువారీ జీవితం..**

గాంధీజీ తన దినచర్యను గోరువెచ్చని నీటితోనే ప్రారంభించేవారు. ఇలా చేయడం వల్ల రక్త నాళాలు ఉత్తేజితం అవుతాయి. కండరాలు, అవయవాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి.అల్లం టీ లేదా హెర్బల్ టీ తాగేవారు.సీజనల్ పండ్లను ఎక్కువగా తీసుకునేవారు.భోజనానికి 20 నిమిషాల ముందు కూరగాయలు,పండ్లతో చేసిన సలాడ్ తీసుకొనేవారు.మధ్యాహ్న భోజనంలో పప్పుతోపాటు తృణధాన్యాలతో చేసిన రొట్టెలను తీసుకొనేవారు. దంపుడు బియ్యంతో చేసిన అన్నం తినేవారు. అలాగే ఆయన భోజనంలో పెరుగు ఉండేలా చూసుకొనేవారు.సాయంత్రం పూట గ్రీన్ టీ లేదా అల్లం టీని తాగేవారు. డ్రై ఫ్రూట్స్‌ను స్నాక్స్‌గా తీసుకొనేవారు.గాంధీజీ రాత్రి భోజనం చాలా తక్కువగా ఉండేది. రాగి జావ, జొన్న అంబలి లాంటివి తాగేవారు.ఇక పడుకోడానికి 30 నిమిషాల ముందు ఆయుర్వేద మూలికలు కలిపిన కప్పు గోరువెచ్చని పాలను తీసుకునేవారు

# అమ్మల కోసమూ అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఎలా పనిచేస్తుందంటే



అన్నిటా మిన్నగా వినిపిస్తున్న ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు.. కాబోయే అమ్మలు, పుట్టబోయే బిడ్డల కోసం పనిచేయనున్నది. ఐటీలో అగ్రగామి, సిలికాన్ వ్యాలీ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన బెంగళూరు నగరం ఇందుకు వేదిక అవుతున్నది. మాతాశిశు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా బెంగళూరు మహా నగర పాలక సంస్థ ఆరోగ్య విభాగం 'ఏఐ' సాయం తీసుకుంటున్నది.'సేవ్‌మామ్' పేరుతో ఏఐ ఆధారిత పైలట్ ప్రాజెక్టు ఇటీవలే ప్రారంభమైంది. దీని ద్వారా నగరంలోని గర్భిణులు, నవజాత శిశువులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తున్నది. సురక్షితమైన ప్రసవాలు జరిగేలా చూసుకోవడానికి ఈ ప్రాజెక్టులో ఇప్పటికే 300 మంది గర్భిణులు పేర్లను నమోదు చేసుకోగా.. వీరిలో 15 మంది హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్నవారిని గుర్తించారు.వీరికి పూసల దండలను పోలిన ఏఐ ఆధారిత స్మార్ట్ గ్యాడ్జెట్లను అందించనున్నారు. ఈ స్మార్ట్ గ్యాడ్జెట్లు స్థానిక ఆశా కార్యకర్తలు మొదలుకొని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ క్లినిక్‌లతో అనుసంధానమై ఉంటాయి. ఇవి ప్రసవం అయ్యేవరకూ గర్భిణుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు ట్రాక్ చేస్తాయి. వారు ఎప్పుడు డాక్టర్ దగ్గరికి వెళ్లాలో, ఎలాంటి పరీక్షలు చేయించుకోవాలో చెబుతాయి.పరీక్షల ఫలితాలను కూడా ట్రాక్ చేస్తాయి. ఏదైనా ఇబ్బంది తలెత్తినప్పుడు స్థానిక ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులకు సందేశాలు పంపుతాయి. ఇలా.. గర్భిణులతోపాటు వారికి పుట్టిన శిశువుల సంరక్షణ కోసం వెయ్యి రోజులపాటు ఫాలోఅప్ సేవలు అందిస్తాయి. డెలివరీ తర్వాత కూడా.. శిశువులను మానిటర్ చేస్తూ, ఎప్పుడెప్పుడు టీకాలు వేయించాలో కూడా చెబుతాయి. ప్రస్తుతం పైలట్ ప్రాజెక్టుగా మొదలైన ఈ కార్యక్రమం సత్ఫలితాలను అందిస్తే.. మరింత విస్తృతంగా ఉపయోగించే యోచనలో ఉన్నారు అధికారులు.

SPHOORTI PATRIKA (Telugu Daily) | PRGI Reg. No. APTEL/26/A0542 | Publisher, Printer & Editor: NarasaNaidu Boya | Printed at: Rajeswari Printers, Kurnool | Place of Publication: Kurnool, Andhra Pradesh | Cell: 8179446036, 7794947413 | Email: sphoortipatrika@gmail.com | Website: www.sphoortipatrika.com